# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 245 పేజీలు - 6 శనివారం 27 జూలై 2024



## విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దిన పత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.





## - సీఎం రేవంత్

### స్థానిక ఎన్నికల ప్రక్రియ

# వేగవంతం చేయండి

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూలై26:** స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికలపై శుక్రవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు.ఎన్నికల ప్రక్రియ ప్రారంభించడానికి ఉన్న ఆటంకాలు ఏమిటని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘానికి (ఎస్ఈసీ) నూతన ఓటర్ల జాబితా రావాల్సి ఉందని అధికారులు తెలిపారు. అందుకు ఎంత సమయం పడుతుందని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఇప్పటికే రెండు రాష్ట్రాలకు ఈసీఐ జాబితా పంపిందని, మనతో పాటు మరో ఆరు రాష్ట్రాలకు మరో వారంలో జాబితాలు పంపిస్తుందని అధికారులు సమాధానమిచ్చారు.జాబితా రాగానే వెంటనే ఎన్నికల ప్రక్రియ ప్రారంభించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వారంలోపే ఆయా స్థానిక సంస్థలకు తగినట్లు ఓట్లర్ల జాబితాలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రిజర్వేషన్లకు సంబంధించి బీసీ కమిషన్ సైతం నిర్దిష్ట గడువులోగా తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మాజీ మంత్రి జానా రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, బీసీ కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, వేముల శ్రీనివాసులు, సంగీత సత్యానారాయణ, అజిత్ రెడ్డి, అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

## కార్గిల్ అమరవీరులకు రాష్ట్రపతి, ప్రధాని నివాళి



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూలై26:** భారత భూభాగాన్ని ఆక్రమించాలని ప్రయత్నించిన పాకిస్థాన్ సేనలను తరిమికొట్టిన భారత సైన్యం వీర పరాక్రమానికి ప్రతీక కార్గిల్ యుద్ధం..ఆ విజయ గాథకు నేటితో సరిగ్గా పాతికేళ్లు. ఈ నేపథ్యంలో నాటి యుద్ధంలో అమరులైన వీర జవాన్లకు 25వ కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అమరవీరులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ నివాళు లర్పించారు.**రాష్ట్రపతి నివాళులు...** కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా రాష్ట్రపతి ఎక్స్ వేదికగా అమరవీరుల త్యాగాలను గుర్తుచేసుకున్నారు. ”మన సాయుధ దళాల ధైర్యం, పరాక్రమానికి ప్రతీక విజయగాథ. 1999 నాటి కార్గిల్ యుద్ధంలో మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన ప్రతి జవాన్‌కు నివాళులర్పిస్తున్నా. వారి త్యాగం, శౌర్యం నుంచి దేశ ప్రజలంతా స్ఫూర్తి పొందుతారు. జై హింద్. జై భారత్” అని రాష్ట్రపతి రాసుకొచ్చారు. **కార్గిల్‌లో మోదీ...** కార్గిల్‌లోని ద్రాస్‌లో గల యుద్ధవీరుల స్మారకాన్ని ప్రధాని మోదీ నేటి ఉదయం సందర్శించారు. యుద్ధంలో ప్రాణాలర్పించిన వీర సైనికులకు అంజలి ఘటించారు. ఈ సందర్భంగా అమర జవాన్ల సతీమణులు, కుటుంబసభ్యులతో ప్రధాని కొద్దిసేపు ముచ్చటించారు. **ఢిల్లీలో రాజనాథ్ సింగ్...** ఇక, ఢిల్లీలోని జాతీయ యుద్ధ స్మారకం వద్ద కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అమర జవాన్లకు నివాళులర్పించారు. అలాగే ద్రాస్‌లోని కార్గిల్ యుద్ధ స్మారకం వద్ద చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ అంజలి ఘటించారు. అమరవీరుల త్యాగాలను వృథా కానివ్వబోమని అన్నారు.

## ఈ నీతి ఆయోగ్‌ని ఆపండి : మమతా బెనర్జీ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూలై26:** పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శుక్రవారం నాడు నరేంద్ర మోడీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (NDA) ప్రభుత్వం 2015లో స్థాపించబడిన ‘నీతి ఆయోగ్’ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఐదు సంవత్సరాల ప్రణాళికను రూపొందించే ప్రణాళికా సంఘాన్ని తిరిగి తేవాలని డిమాండ్ చేశారు.“ఈ నీతి ఆయోగ్‌ని ఆపండి. సమావేశాలు ఏర్పాటు చేయడం తప్ప మరేమీ చేయడం లేదు. ప్రణాళికా సంఘాన్ని తిరిగి తీసుకురండి” అని బెనర్జీ రాజధానిలో ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగే నీతి ఆయోగ్ సమావేశానికి హాజరయ్యేందుకు ముందు రోజు చెప్పారు.

### ఆగస్టు 2 వరకు ప్రభుత్వానికి

# డెడ్‌లైన్: కేటీఆర్

- కాళేశ్వరం పంపులు ఆన్ చేసి ప్రాజెక్టులు నింపాలి
- లేదంటే కేసీఆర్ ఆధ్వర్యంలో 50వేల మంది రైతులతో వచ్చి మేమే పంపులు ఆన్ చేస్తాం
- కేటీఆర్ బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అల్టిమేటం
- కన్నెపల్లి పంప్ హౌస్, మేడిగడ్డను సందర్శించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల బృందం



**తొలి అక్షరం/మహాదేవపూర్,జూలై26:** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టు ఆగస్టు 2 లోగా పంపులు ఆన్ చేసి రైతాంగానికి నీరందించాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టు పై చేస్తున్న ఆరోపణల నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం, మాజీ ప్రజా ప్రజలతో కలిసి శుక్రవారం కాళేశ్వరం కన్నెపల్లి, మేడిగడ్డను సందర్శించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఈ ఆగస్టు 2లోపు కన్నె పెల్లి లక్ష్మీ పంప్ హౌస్ లోని పంపులు ఆన్ చేసి రైతాంగానికి నీరందించకపోతే తెలంగాణ రాష్ట్రం మొత్తంలో 50వేల మంది రైతులతో కలిసి ప్రాజెక్టు వద్దకు వెళ్లి మేమే పంపులు ఆన్ చేసి రైతులకు నీరందేలా చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులకు నినందించకుండా రైతులపై కక్ష సాధింపు చర్యకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. పగా ప్రతీకారం ఉంటే కేసీఆర్ తో చూసుకోవాలని, కానీ అమాయకులైన రైతుల జీవితాలతో ఎందుకు ఆడుకుంటున్నారని ప్రశ్నించారు. బ్రహ్మాండమైన ప్రాజెక్టు నిర్మించి ఇస్తే వాటిని ఉపయోగించుకోకుండా లేనిపోని రాద్ధాంతం చేస్తున్నారన్నారు.

## రేవంత్ రెడ్డి సర్కార్ కీలక నిర్ణయం..ఎల్ఆర్ఎస్ కొత్త విధివిధానాలు..!



2లో


## రుణమాఫీ సరే. వడ్డీ డబ్బులేవి. రేవంత్‌ను నిలదీసిన హరీశ్ రావు

- రుణ మాఫీ జాప్యంతో కొండలా పెరిగిన మిత్తిరైతులకు కొత్త సమస్యలు
- కొసరు కడితేనే రుణమాఫీ అంటూ బ్యాంకులు వేధింపులు
- ఆ సంగతి చూడమంటూ రేవంత్‌కు హరీశ్ ట్వీట్



2లో

## విద్యార్థులకు షూ పంపిణీకి సీఎం రేవంత్ శ్రీకారం..



తొలి అక్షరం/హైదరాబాద్,జూలై26: జడ్చర్ల నియోజకవర్గానికి చెందిన ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులకు షూ పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం తమ నివాసంలో ప్రారంభించారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీల్లో చదువుతోన్న సుమారు 27వేల మంది విద్యార్థులకు ఉచితంగా షూ అందిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సేవలను ముఖ్యమంత్రి అభినందించారు.

## ధరణిపై రేవంత్ సమీక్ష




తొలి అక్షరం/హైదరాబాద్,జూలై26: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో ధరణిపై నేడు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మంత్రి పొంగులేటి, తెలంగాణ సీఎస్ శాంతికుమారి, కోదండరెడ్డి, కే కేశవరావు పాల్గొన్నారు. ధరణిలో సమస్యలు, మార్పులు – చేర్పులు ఇతర అంశాలపై సమీక్ష జరిపారు. సీఎం మాట్లాడుతూ ధరణి సమస్యల పరిష్కారానికి లోతుగా అధ్యయనం చేయాలన్నారు. శాశ్వత పరిష్కారం చేపట్టాలని సూచించారు. సవరణల వల్ల కొత్త సమస్యలు రాకుండా చూడాలన్నారు. మార్పులు, చేర్పులపై ప్రజాభిప్రాయం, అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. వారి అభిప్రాయాల మేరకు సమగ్ర చట్టం తేవాలన్నారు. అవసరమైతే అసెంబ్లీలో ధరణిపై చర్చ చేపడదామన్నారు.జీవో 317పై మంత్రివర్గ ఉపసంఘం సమావేశం. జీవో 317పై మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ దామోదర రాజనర్సింహ, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగులే కీలకం: సీఎం రేవంత్ రెడ్డి

తొలి అక్షరం/హైదరాబాద్,జూలై26: తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగులే కీలకమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వట్టినాగులపల్లిలో రాష్ట్ర విపత్తు నిర్వహణ అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఉద్యోగుల పాసింగ్ అవుట్ పరేడ్‌లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగుల ఆత్మస్థైర్యం దెబ్బతిన్నదని ఆరోపించారు. యువత అంతా ఉద్యోగ, ఉపాధి కోసం కళ్లు కాయలు కాసేలా ఎదరుచూశారన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో కూడా నిరుద్యోగమే కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 90 రోజుల్లోనే 31వేల పైచిలుకు ఉద్యోగాలకు నియామక పత్రాలు అందజేశామని తెలిపారు. అందరి ప్రాణాలు కాపాడటంలో అగ్నిమాపక సిబ్బంది పాత్ర కీలకమని అన్నారు. పాసింగ్ అవుట్ పరేడ్‌లో 483మంది ఉద్యోగులు శిక్షణ పొందితే అందులో 90శాతం మంది యువకులు గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు కావడం సంతోషకరమన్నారు. ప్రజల ఆలోచనలు వినడం ప్రజా ప్రభుత్వం విధానమని స్పష్టం చేశారు.రాష్ట్ర బడ్జెట్‌లో కూడా విద్యా, వ్యవసాయ రాంగాలకు అత్యంత ప్రాధాన్యం కల్పించామన్నారు. నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యాను అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. వాస్తవాలను అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్‌ను రూపొందిచామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తారీఖునే వేతనం అందుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.



# రేవంత్ రెడ్డి సర్కార్ కీలక నిర్ణయం..ఎల్ఆర్ఎస్ కొత్త విధివిధానాలు..!

తొలి అక్షరం/హైదరాబాద్,జూలై26: తెలంగాణలో గత ప్రభుత్వం తీసుకొచ్చిన "లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం"(LRS) అమలుపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎల్ఆర్ఎస్ వల్ల ప్రజలపై తీవ్ర భారం పడనుందంటూ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో విమర్శించిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త విధివిధానాలు (LRS Guidelines) తీసుకురావాలని యోచిస్తోంది. ఈ మేరకు.. ఎల్ఆర్ఎస్ అమలుపై సచివాయలంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. ఎల్ఆర్ఎస్ విధివిధానాల కసరత్తుపై సమీక్షించారు. ఎల్ఆర్ఎస్ అమలు కోసం కొత్త జిల్లాల వారీగా బృందాలు ఏర్పాటు చేయాలని అధికారులకు భట్టి విక్రమార్క కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ ఎల్ఆర్ఎస్‌ను పకడ్బందీగా అమలు చేయాలని భట్టి విక్రమార్క అధికారులు సూచించారు. ఈ ఎల్ఆర్ఎస్‌కు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 39 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని..



వీలైనంత వేగంగా పరిష్కరించాలని అధికారులకు భట్టి సూచించారు. జిల్లాల వారీగా ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని.. సిబ్బంది కొరత ఉంటే ఇతర శాఖల నుంచి డిప్యుటేషన్‌పై తీసుకోవాలని భట్టి సూచించారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి రామకృష్ణారావు, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిత్తల్, రిజిస్ట్రేషన్ల శాఖ ముఖ్యకార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాష్, గృహనిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వీపీ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.మరోవైపు.. ధరణి పోర్టల్‌లో సమస్యలు, మార్పులు చేర్పులతో పాటు ఇతర అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ధరణి సమస్యల పరిష్కారానికి లోతుగా అధ్యయనం చేయాలని.. సమస్యలకు శాశ్వత పరిష్కారం చేపట్టాలని అధికారులకు రేవంత్ రెడ్డి సూచించారు. సవరణల వల్ల కొత్త సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధరణి పోర్టల్ విషయంలో మార్పులు, చేర్పులపై ప్రజాభిప్రాయం, అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి.. వారి అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలని రేవంత్ రెడ్డి సూచించారు. వారి అభిప్రాయాలు, సూచనలు ఆధారంగా సమగ్ర చట్టం తీసుకురావాలని అభిప్రాయపడ్డారు. ధరణిపై అవసరమైతే అసెంబ్లీలో చర్చ చేపడదామని సీఎం రేవంత్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎస్ శాంతి కుమారి, కోదండరెడ్డి, కె.కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట బిడ్డ ఆర్యన్ రోషన్ ఐఐటీలో చేరుతాడిక..

**- సెమిస్టర్ ఫీజుతోపాటు ల్యాప్ టాప్ అందించిన కలెక్టర్**

**- పేదింటి పిల్లల చదువులకు ప్రజాప్రభుత్వం చేయూత**

తొలి అక్షరం/హైదరాబాద్,జూలై26: చిన్నప్పుడే తండ్రిని కోల్పోయినా, కూలీ పనులు చేసే తల్లి అండతో, సోషల్ వేల్ఫేర్ విద్యా సంస్థల్లో చేరి, చదువుల్లో రాణించి దేశంలోనే ప్రతిష్టాత్మక ఐఐటీలో సీటు సాధించిన సిద్దిపేట జిల్లా బిడ్డ ఆర్యన్ రోషన్ కు ప్రజాప్రభుత్వం అండగా నిలిచింది. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం నకిరేకొమ్ముల గ్రామానికి చెందిన బి.ఆర్యన్ రోషన్ కోహెడలోని సాంఘిక సంక్షేమ గురుకులంలో చదివాడు. పదవ తరగతిలో 10/10 జీపీ, ఇంటర్ లో 93.69 మార్కులు తెచ్చుకొని, జేఈఈ ర్యాంకు ద్వారా తిరుపతి ఐఐటీలో సీటు సాధించాడు. పేదరికం కారణంగా ఫీజు చెల్లించలేని స్థితిలో ఉన్న ఆర్యన్ రోషన్ గురించి వార్తా పత్రికల్లో వచ్చిన కథనాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా యంత్రాంగం స్పందించింది. జిల్లా కలెక్టర్ మను చౌదరి శుక్రవారం నాడు ఆ విద్యార్థిని కలెక్టరేట్ కార్యాలయానికి పిలిపించారు. ఐఐటీ తిరుపతిలో




కెమికల్ ఇంజనీరింగ్ బ్రాంచ్ లో సీటు పొందిన ఆర్యన్ రోషన్‌కు సెమిస్టర్ ఫీజు నిమిత్తం రూ.36,750 చెక్కును అందజేశారు.అలాగే చదవు అవసరాల నిమిత్తం రూ. 40,500 విలువైన ల్యాప్ టాప్ ను కూడా కొనిచ్చారు. భవిష్యత్తులోనూ ప్రజాప్రభుత్వం అండగా ఉంటుందని, ఐఐటీలోనూ రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యార్థి ఆర్యన్ రోషన్ కు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ ఇతర అధికారులు కూడా ఉన్నారు.

# రుణమాఫీ సరే. వడ్డీ డబ్బులేవి. రేవంత్‌ను నిలదీసిన హరీశ్ రావు

**- రుణ మాఫీ జాప్యంతో కొండలా పెరిగిన మిత్తిరైతులకు కొత్త సమస్యలు - కొసరు కడితేనే రుణమాఫీ అంటూ బ్యాంకులు వేధింపులు - ఆ సంగతి చూడమంటూ రేవంత్‌కు హరీశ్ ట్వీట్**


తొలి అక్షరం/హైదరాబాద్,జూలై26: తెలంగాణలో రైతుల రుణమాఫీ అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. డిసెంబర్ తొమ్మిదో తేదీన రుణమాఫీ చేస్తామని చెప్పి ఏడు నెలల కాలయాపన చేసింద న్నారు. దీంతో, రైతులకు కొత్త సమస్యలు ఎదురవుతున్నాయని చెప్పుకొచ్చారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. డిసెంబర్ తొమ్మిదో తేదీన రైతు రుణమాఫీ చేస్తామని మాట తప్పారన్నారు. ఏడు నెలల తర్వాత ఆ ప్రక్రియను ప్రారంభించడం వల్ల రైతులకు కొత్త సమస్యలు ఎదురవుతున్నాయని రేవంత్ దృష్టికి తెచ్చారు. ముందుగా ఏడు నెలల వడ్డీ చెల్లించాకే, రుణ మాఫీ చేస్తామని



బ్యాంకర్లు వేదిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వివరించారు. ప్రభుత్వం చెప్పిన రుణమాఫీ దేవుడెరుగు, వడ్డీ చెల్లించేందుకు కొత్తగా అప్పులు చేయాల్సి వస్తుందని రైతులు బాధపడుతున్నారని పేర్కొన్నారు.ఇదుగో రైతుల ఇబ్బందుల చిట్టా .. ప్రభుత్వం తక్షణం స్పందించి, డిసెంబర్ నుంచి జూలై దాకా వడ్డీని తామే భరిస్తామని, రైతుల నుంచి వసూలు చేయవద్దని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని రేవంత్ ను కోరారు హరీశ్ . ఉమ్మడి మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం శివంపేట్ మండలానికి చెందిన ఒక రైతు క్రాప్ లోన్‌ను, రూ.9వేలు మిత్తి కట్టించుకున్నాకే క్లోజ్ చేశారని పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలానికి చెందిన రైతులకూ ఇదే పరిస్థితి ఎదురైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. తనకు రైతులు పంపిన విజ్ఞప్తులను పరిశీలనకు పంపుతున్నానని, వాటిని వెంటనే పరిష్కరించాలని సిఎంను కోరారు.

## ఆగస్టు 15 తర్వాత ఉద్యోగులకు డీఏ ప్రకటిస్తాం : సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి

తొలి అక్షరం/హైదరాబాద్,జూలై26: రైతు రుణమాఫీ పూర్తయిన వెంటనే ఆగస్టు 15 తర్వాత ఉపాధ్యాయ, ఉద్యోగులకు బకాయి ఉన్న డీఏను ప్రకటిస్తామని ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి తెలిపారు. బకాయి ఉన్న డీఏల్లో ఒకటా, రెండా ఎన్ని ఇవ్వాలన్నది ముఖ్యమంత్రి నిర్ణయిస్తారని తెలిపారు. యూఎస్పీ, జాక్టో, టీటీజేఏసీ తదితర ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో శుక్రవారం నాడు వేం నరేందర్ రెడ్డి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా బదిలీలు, పదోన్నతుల్లో ఏర్పడిన సమస్యలపై అప్పీలును సత్వరమే పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు కోరారు. ఇందుకు సీఎం సలహాదారు సానుకూలంగా స్పందించారు. దీనిపై అధికారులను ఆదేశిస్తామని చెప్పారు.అన్ని సంఘాలు చర్చించి ప్రాధాన్యత క్రమంలో సమస్యల జాబితాను ఉమ్మడిగా రూపొందించి ఇవ్వాలని ఈ సందర్భంగా సంఘాల ప్రతినిధులకు వేం నరేందర్ రెడ్డి సూచించారు. మూడు జేఏసీల ప్రతినిధులు, అధికారులతో సమావేశం నిర్వహించి సాధ్యాసాధ్యాలపై చర్చించిన ముఖ్యమంత్రితో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించుకుందామని తెలిపారు.



## మరో నాలుగు రోజులు భారీ వర్షాలు.. ఆరు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ

తొలి అక్షరం/హైదరాబాద్,జూలై26: రాష్ట్రంలో వారం రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ వాతావరణ కేంద్రం మరోసారి వర్షం హెచ్చరికలు జారీచేసింది. మరో నాలుగు రోజుల పాటు వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా కుండపోత వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది.ముఖ్యంగా నిజామాబాద్, కామారెడ్డి, ఆదిలాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్, మెదక్‌లో ఈదురుగాలలతో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. హైదరాబాద్‌తో పాటు జగిత్యాల, మెదక్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, కరీంనగర్, హనుమకొండ, జనగాం, వరంగల్, మహబూబాబాద్, నాగర్‌కర్నూలు, వనపర్తి జిల్లాలకు ఎల్లోఅలర్ట్ జారీ చేసింది.భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. గత 24 గంటల్లో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లిలో అత్యధికంగా 5.76 సెం.మీ వర్షపాతం నమోదైంది.



# విద్యార్థి దశలోనే సహాయ గుణం ఉండాలి

**- వికాస తరంగిని బాధ్యులు కార్యదర్శి,న్యాయవాది రంగనాథ స్వామి**




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూలై26:** నర్సంపేట లోని గురిజాల హై స్కూల్ విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు.కార్యక్రమంలో వికాస తరంగిని బాధ్యులు కార్యదర్శి,న్యాయవాది రంగనాథ స్వామి మాట్లాడుతూ..విద్యార్థి దశలో మంచి ప్రవర్తన క్రమశిక్షణ తో పాటు మీ దగ్గర ఉన్నది ప్రక్కవాడికిచ్చే సద్గుణం ఉండాలని చెప్పారు, మండలంలోని వివిధ పాఠశాలలో జరిగిన ఇట్టి పోటీలు ప్రతి స్కూల్ నుండి 4 గురి చొప్పున జిల్లా స్థాయి పోటీలకు పెద్ద ఎత్తున ఈ ఆగస్టు 2న జరుగుతాయని శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన జీయర్ స్వామి వారి మంగళషాషాణాలతో సెంట్రల్ కమిటీ ఏర్పాటు చేసిన వికాస తరంగిని నర్సంపేట శాఖ, ప్రజ్ఞ, సంస్కార విభాగ పాఠశాల ఉపాధ్యాయుల వారి సమక్షంలో తరగతి గదిలో వ్యాస రచన,డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులు 6,7,8,9,10 తరగతులు వారు పోటీల్లో పాల్గొన్నారు.చివరగా ఆతిద్య గురిజాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రామచంధర్ రావు ఉపాధ్యాయ బృందం పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

# విద్యపై ఆశల వ్యక్తీకరణ లేని రాష్ట్ర బడ్జెట్

**- టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు కవిత**



**తొలి అక్షరం/నెల్లికుదురు,జూలై26:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని టీపిటీఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు కవిత అవేదన వ్యక్తం చేశారు.శుక్రవారం టీపిటిఎఫ్ ఆధ్వర్యంలో జెడ్పిఎస్ఎస్ ఆలేరుపాఠశాలలో భోజన విరామ సమయంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కవిత హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ పై మాటలేతప్ప చేతలు లేవన్నట్టుగా తేటతెల్లమైందని,రాష్ట్ర బడ్జెట్లో కేటాయింపులు గత ప్రభుత్వ విధానాన్నే కొనసాగించి. 2,91,159 కోట్లలో కేవలం 7.31 శాతం నిధులు దక్కడమేమిటని.ఆమెప్రశ్నించారు. గత సంవత్సరం 6.56 శాతం కేటాయిస్తే, ఇప్పుడు 21,292 కోట్లు కేటాయించడం,విశ్వవిద్యాలయాలకు గత ప్రభుత్వం ఇచ్చిన విధంగానే 500 కోట్లు కేటాయించడం చూస్తే విద్యపట్లగతప్రభుత్వవిధానాన్నేకొనసాగించడం జరిగిందన్నారు. విద్యారంగంపట్ల వినూత్న మార్పులు చేస్తామని ఇంటర్నేషనల్ స్కూల్స్ ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అన్నారు. కాని అందుకు తగిన విధంగా బడ్జెట్ కేటాయింపులు చేయలేక గత ప్రభుత్వ బాటలోనే ప్రస్తుత ప్రభుత్వం కొనసాగుతుంది. నిధుల కేటాయింపు పెంచకపోవడంతో విద్యను ప్రవేటు రంగానికి వదిలివేసే కుట్రగా భావించాల్సి వస్తోందని ఆందోళ్ల వెలిబుచ్చారు. కాగా కాంగ్రెస్ మేనిఫెస్టోలో విద్యకు 15 శాతం నిధులు అన్నారు అందులో సగం కూడా కేటాయించలేదు. ఈ అరకొర నిధులతో అందరికీ ప్రమాణాలతో కూడిన అందని ద్రాక్ష కానున్నదని అన్నారు. మండల కార్యదర్శి సంగ శ్రీనివాస్ జయప్రకాష్, హరీష్, నర్సయ్య,స్రవంతి,మహేష్,సునీత,స్రవంతిలు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన సేవాలాల్ సేన జిల్లా నాయకులు

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూలై26:** ఖమ్మం జిల్లాకు నూతనంగా విచ్చేసిన ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మి ల్ ఖాన్ ను శుక్రవారం సేవాలాల్ సేన జిల్లా నాయకులు గుగులోత్ నెహ్రూ నాయక్ సేవాలాల్ సేన పాలేరు నియోజకవర్గ నాయకులు భూక్య బద్రు నాయక్ శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ ముజమ్మి మిల్ ఖాన్ ను కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఘనంగా యోనెక్స్ - సన్ రైజ్ 10వ తెలంగాణ రాష్ట్ర షటిల్ బాడ్మింటన్











**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూలై26:** 17 సంవత్సరాల లోపు వారికి వరంగల్ బాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యములో వరంగల్ క్లబ్ ప్రాంగణములో రంగ రంగ వైభవంగా పోటీలు జరిగినవి.రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన క్రీడాకారులు వారి క్రీడాస్పూర్తితో విశేష ఆదరణ పొందారు.గత మూడు రోజులుగా పండుగ వాతావరణంతో క్లబ్ ప్రాంగణం ప్రజ్వరిల్లింది. క్రీడాకారులు వారి అద్భుత ప్రదర్శన అందరిని ఆకర్షింది.ఈ వాతావరణం వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా విచ్చేసి విజేతలకు బహుమతి ప్రదానంతో ముగిసింది. వరంగల్ బాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.రమేష్ కుమార్ మాట్లాడుతూ.... ఎటువంటి పొరపాట్లు లేకుండా నిర్విఘ్నంగా నిర్వహించడంలో ప్రతి ఒక్కరిది ప్రముఖ పాత్ర ఉందని తెలుపుతూ వారికి కృత్ణతలు తెలిపారు.కోశాధికారి నాగ కిషన్,సెక్రటరీ రమేష్ రెడ్డి,ఆర్గనైజింగ్ సెక్రటరీ జితేందర్ రెడ్డి ఎసిపి ల పాత్ర మరువలేనిది అన్నారు.క్లబ్ సెక్రటరీ రవీందర్ రెడ్డి వారి కార్య వర్గ సభ్యులందరికి క్లబ్ ప్రాంగణములో పోటీలు నిర్వహించ అనుమతించినందులకు, సహకరించినందులకు కృత్ణతలు తెలిపారు. క్రీడాకారులను వారు చూపిన క్రీడా స్పూర్తిని అభినందిస్తూ మాదకద్రవ్యాల పట్ల అప్రమతంగా ఉండాలని హితువు పలికారు.ముఖ్య అతిథి కమీషనర్ అంబర్ కిశోర్ ఝా మాట్లాడుతూ..క్రీడాకారులు ప్రదర్శించిన ఆట అద్భుతంగా ఉందని అన్నారు. పాల్గొన్న వారు ఎంత గొప్పగా ఆడారో ఊహించోకోగలనన్నారు.ఆటలలో గెలుపు ఓటములు ముఖ్యం కాదన్నారు.క్రీడాస్పూర్తి,క్రమశిక్షణ, ఉపదేశఆచరణ చాలా అవసరమని హితువు పలికారు.అనుకూలించిన సమయములో కొంత సమయాన్ని క్రీడాకారులందరితో గడపడం ఆహ్లాదకరంగ ఉందని,విజేతలందరికి బహుమతులు అందచేయడం సంతోషంగా ఉన్నదని తెలిపారు.వరంగల్ బాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ రమేష్ రెడ్డి వందన సమర్పణలో పోలీస్ కమిషనర్ తన విలువైన సమయాన్ని కేటాయించినందుకు అందరి తరపున కృతజ్ఞతలు తెలుపుతూ..ఈ జయప్రదంగా కార్యక్రమములో పాల్గొన్న, కారకులైన ప్రతిఒక్కరిని, సహకరించిన ప్రతి ఒక్కరికి పోలీస్ కమీషనర్ చేత జ్ఞాపిక ప్రదానం చేయించారు.బాలుర విజేత శశాంక్ వనమాల,ద్వితీయుడు సాయి నిచికేత్ భట్రాజు, బాలిక విజేత కీర్తి మంచాల, ద్వితీయురాలు ఆలూరి అక్షయ చౌదర,బాలుర డబుల్స్ విజేతలు యువ సూర్య జాగర్లమూడి,సాయి సిద్దార్థ్ ఆర్, బాలికల డబుల్స్ విజేతలు లక్ష్మీ రిధిమా,దేవినేని సరయు సూర్యనేని,మిక్స్ డ్ డబుల్స్ ఆదిత్య హర్ష వర్ధన్ బొమ్మకంటి,రిషిత పాండే,పివిఎల్ కుమార్ మ్యాచుల కంట్రోలర్ గా,జి. కిషోర్ చీఫ్ రిఫరీ గా వ్యవహరించారు.ఆఖరి రోజు క్రీడాకారుల పరిచ కార్యక్రమము పింగళి వెంకటేశ్వర రావు జాతీయ అధ్యక్షులు – ఎఫ్ఎల్డిఐ,సంజీవ రావు విశ్రాంత అదనపు ఎస్పి లతో ప్రారంభమై,డాక్టర్ రమేష్ కుమార్,జితేందర్ రెడ్డి ఏసిపి,రవీందర్ రెడ్డి–వరంగల్ క్లబ్ సెక్రటరీ లతో ముగిసింది.వందన సమర్పణ తర్వార పండుగా వాతావరణం,సాధారణ వాతావరణంగా మారిపోయింది.



# విద్య వ్యవస్థపై నేషనల్ అచీవ్మెంట్ సర్వే (నాస్) ఫోకస్




**- బోధన అభ్యసన స్థాయిపై శిక్షణ కార్యక్రమాలు**

**- పాఠశాల విద్యార్థులకు నేషనల్ అచీవ్మెంట్ టెస్ట్**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూలై26:** పాఠశాల విద్యా వ్యవస్థలో విద్యార్థుల అభ్యసన స్థాయిలో భోధనాభ్యసకులకు సమగ్రమైన నిర్దిష్ట బోధనా అంశాలపై పరిపూర్ణమైన పరిజ్ఞానానికి బోధన సరళిని ఉన్నతీకరించడంలో ప్రత్యేక కార్యచరణను నేషనల్ అచీవ్మెంట్ సర్వే (నాస్)జాతీయ స్థాయి నుండి రాష్ట్రాలు జిల్లాలు మండల స్థాయి లో ఉన్నటువంటి పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల యొక్క విద్య అభ్యసన అవగాహన స్థితిగతులను పర్యవేక్షించి అందుకు అనుకూలమైన విధి విధానాల రూపకల్పంలో ముందుంటుంది పాఠశాల స్థాయి విద్యార్థులలో అభ్యసన లక్ష్యాలు విద్యా ప్రమాణాల అభివృద్ధి జరగడానికి సరైన రీతిలో బోధనాభ్యాసనం ఆశించిన ఫలితాల రూపకల్పన దిశగా రెండు వేల ఒకటో సంవత్సరం నుండి విద్యా వ్యవస్థను పటిష్ట పరిచే విధంగా జాతీయ విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నాస్ విద్యార్థి యొక్క అభ్యసన ఫలితాలపై విద్యా వ్యవస్థలో అవసరమైన బోధనా అభ్యసనాలను అభివృద్ధి విధానాలు మెరుగుపరిచే విధంగా విధంగా ప్రత్యేక దృష్టి సారిస్తుంది.భారత దేశ విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ అచీవ్మెంట్ సర్వే ( నాస్) భారతదేశంలో విద్యనభ్యసిస్తున్న ఆరు తొమ్మిది పది తరగతులు చదువుతున్న అన్ని యజమాన్యాల్లోని పాఠశాల విద్యార్థుల తరగతి అభ్యసనలో స్థాయి ఫలితాలను పరీక్షించే విధంగా విశ్లేషించి అవసరమైన నిర్ణయాత్మక కార్యచరణలను రూపొందిస్తుంది. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల తీరుపై విశ్లేషణ చేసే క్రమానుగతిలో నాస్ విద్యార్థుల ప్రగతి సర్వే కేంద్రీకృతంగా జాతీయస్థాయి నుండి రాష్ట్రాల వరకు అన్ని యాజమాన్యాలోని విద్యార్థుల బోధనాభ్యాసాల సరళీకృతం చేసేందుకు నేషనల్ అచీవ్ మైంట్ టెస్ట్ నిర్వహించి వాటి ఆధారంగా విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించి జాతీయ రాష్ట్ర జిల్లా మండల స్థాయి వరకు అభ్యాసకులకు బోధకులకు అవసరమైన సూచనలు సలహాలు అవసరమైన విధి విధానాల రూపకల్పనలో సహాయ సహకారాలు అందిస్తుంది.నేషనల్ అచీవ్మెంట్ సర్వే భార తదేశ విద్యా వ్యవస్థలో కీలకంగా మారిన నేపథ్యంలో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ సహకారంతో విద్యార్థుల అభ్యసన ఫలితాన్ని అంచనా వేసి వాటి ఆధారంగా విద్యార్థి సాధించిన సామర్థ్యాలను మూల్యాంకనం అవసరమైన విద్యా ప్రమాణాలు అందించే విధంగా నాస్ సర్వేలను సిద్ధం చేసుకుంటుంది సర్వేల ఆధారంగా విద్యార్థుల్లో సామర్థ్యాల్లో ఎగుడుదిగుడుల యొక్క అభ్యసనాన్ని మెరుగుపరచడానికి భారత ప్రభుత్వ మంత్రిత్వ శాఖ మార్గదర్శకంలో అభ్యసన విధానాలను రూపొందించటలో నాస్ కృషి చేస్తుంది.

**నేషనల్ అచీవ్ మెంట్ టెస్ట్‌కు సన్నద్ధం**

ప్రస్తుత విద్యా సంవత్సరంలో నేషనల్ అచీవ్మెంట్ సర్వే ఆధ్వర్యంలో దేశంలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలోని నేషనల్ అచీవ్ మెంట్ టెస్ట్ నిర్వహించబోతున్నది ఈ క్రమంలో ఆరో తరగతి తొమ్మిది పది తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక సామర్థ్యాల పరీక్షించి విద్యా స్థాయి వివిధ రాష్ట్రాల్లో తీరుతున్నలను సంగ్రహించే విధంగా విశ్లేషించి అవసరమైన వ్యూహాత్మక బోధనాభ్యాసనకు దోహదపడే అంశాలపై జాతీయస్థాయిలో రాష్ట్రస్థాయిలో సంబంధిత రిసోర్స్ పర్సన్స్ కు శిక్షణా తరగతులు నిర్వహించడం ద్వారా మండల స్థాయిలో సమావేశంలో ఏర్పాటు చేసి ఆరు తొమ్మిది పది తరగతుల విద్యార్థులకు వివిధ సబ్జెక్టు లు బోధించే ఉపాధ్యాయులకు శిక్షణ సమావేశాలలో నాస్ పై ప్రత్యేక అవగాహన కల్పిస్తుంది.నేషనల్ అచీవ్మెంట్ టెస్టును నిర్వహించేందుకు నాస్ అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నది.గత సర్వేల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు తక్కువే అని గణాంకాలు సూచిస్తున్నాయు నాస్ గతంలో నిర్వహించిన సర్వేల ప్రకారం విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలు విషయపరిజ్ఞానం అంచనాలకు మించి చాలా తక్కువ ఉందని తేలింది.ఏదేమైనా జాతీయస్థాయిలో దేశంలోని విద్యార్థుల బోధనాభ్యసనలను మెరుగుపరిచేందుకై ప్రతిష్టమైన గుణాత్మక విద్యను అందించేందుకు (నాస్ ) నేషనల్ అచీవ్ మెంట్ సర్వే ప్రత్యేకమైన కార్యచరణకు శ్రీకారం చుట్టింది. **(దాడిశెట్టి)**

# విద్యార్థులు ఉన్న చోట టీచర్ లేరు టీచర్ ఉన్న చోట విద్యార్థులు లేరు

**- చదువులు సాగేది ఎలా ? - డిటిఎఫ్ మండల నాయకులు ఆంగోత్ భద్రయ్య యాకయ్య**



**తొలి అక్షరం/చెన్నారావుపేట,జూలై26:** చెన్నారావుపేట మండలంలో చెన్నరావు పేట్, ఉప్పరపల్లి, కోనాపురం, లింగాపురం,పాపయ్యపేట,జల్లి గ్రామాలలో మొత్తం 6హైస్కూల్ లు, బోజెర్వు, ఎల్లాయి గూడెం,బాపూనగర్,అమీనాబాద్ లో మొత్తం 4ప్రాథమికోన్నతపాఠ శాలలు,మిగతా ఆవాస తండాలలో 42 ప్రాథమిక పాఠశాలలు ఉన్నవి మొత్తం టీచర్ లు185 కి గాను 138 మంది పనిచేస్తున్నారు.47మంది ఖాళీలుగా చూపిస్తున్నారు.42 ప్రాథమిక పాఠశాలలో బురుకుంటా తండా చౌళ్ళతండా,దేసులతండా, గొల్లభామల తండా, హట్యాతండా, కండిగడ్డ తండా, కోరంకుంటా తండా, లచ్చినాయక్తండా, మాణిక్యాతండా,మాలోత్ తండా,నౌశ్య తండా,పుల్లాయి బోడుతండా, వాల్య తండా సెంట్ థెరిసా తిమ్మరాయని పహాడ్ మొత్తం 14 స్కూల్ లు మూత పడినవి.ఇంకను 10 మంది లోపు విద్యార్థులు ఉన్న పాఠశాలలు 10ఉంటాయి ఇలా ఉండగా విద్యా శాఖ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మండలస్థాయి ఎంఈఓ,ఎంఎన్ఓలు కాంప్లెక్ పాఠశాలల హెడ్ మాస్టర్లు,ఉపాధ్యాయ సంఘాల తో ఇటీవల సమావేశం ఏర్పటు చేశారు.ఈ సమావేశంలో 19మంది టీచర్లు విదార్థులు లేని చోట ఉన్నటు గుర్తించారు.వారిని విద్యార్థులు అధికంగా ఉన్న పాఠశాలలకు సర్దుపాటు చేశారు.జిల్లా విద్యాశాఖ అధికారి అనుమతులు కూడా పొందినారు.కాని అ టీచర్ లు కొంత మంది తమకు అనుకూలంగా ఉన్నచోటు కు వెళ్లారు.మరికొంత మంది సర్దుబాటు చేసిన చోట కాకుండా వేరే పాఠశాల లకు వెళ్ళుతుండటం వల్ల మొదటి యూనిట్ పరీక్ష లు సమీపిస్తున్న ఇంత వరకు టీచర్ లు లేక విద్యార్థులు ఉన్న పాఠశాలలకు నష్టం జరుగుతుంది.టీచర్ ల ప్రయోజనం చూడకుండా విద్యా ర్థులకు న్యాయం జరిగే విధంగా సద్దుబాటు జరగాలి ఈ విషయం పై ఉపాధ్యాయ సంఘ నాయకులను అడుగగా ఎంఈఓ,ఎంఎన్ఓ,మధ్య సఖ్యత లేకపోవడం తో ఇలా జరుగు తున్నట్లు వాపోతున్నారు. నిర్ణయాలు అమలు చేసేఅధికారులు లేనప్పుడు ఉపాధ్యాయ సంఘుల సమావేశం ఎందుకు ? అంటూ డిటిఎఫ్ మండ ల శాఖనాయకులు,అంగోత్ భద్రయ్య,యాకయ్య లు ప్రశ్నిస్తున్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం

**- గత ప్రభుత్వ అనవాతీనే కోనసాగింపు - ఫీజు రీయంబర్స్ మెంట్స్,మెస్ ఛార్జీలు పై స్పష్టత కరువు - ఎస్ఎఫ్ఐ నెక్కొండ మండల కార్యదర్శి బానోత్ వినోద్ కుమార్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూలై26:** తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్లో విద్యా రంగానికి తీవ్ర అన్యాయం చేసిందని ఎస్ఎఫ్ఐ నెక్కొండ మండల కమిటీ అభిప్రాయం వ్యక్తం చేసింది.అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి కేవ లం 7.3 శాతం ఇది గత ఓటాన్ బడ్జెట్లో కేటాయించిన బడ్జెట్ కంటే తక్కువ.గత బడ్జెట్లో విద్యారంగానికి 21,389 కోట్ల రూపాయలు కేటాయించింది.అది ప్రస్తుతం 21,292కోట్లు కేటాయించారు.ఈ నిధులతో ప్రస్తుతం ప్రభుత్వ విద్యయే మాత్రం అభివృద్ధి కాదని ఎస్ఎఫ్ఐ భావిస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టి నట్లు ప్రతి మండలంలో తెలంగాణ మోడల్ ఇంటర్నేషనల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామని చెప్పినది.కానీ దాని ఊసు ఈ బడ్జెట్లో లేదు. ప్రతి రెండు గ్రామాలకు ఒక గురుకులం అని అన్నారు.దాని గురించి చేర్చే లేదు.యూనివర్శిటీల అభివృద్ధి రాష్ట్రంలో 500 కోట్లతో ఎలాసాధ్యం అవుతుంది. వీటిలో ఉస్మానియా,మహిళా యూనివర్సిటీ 200 కోట్లు పోనూ 300 కోట్లు పలహారం పంచి నట్లు పంచారు.యూనివర్శిటీల నిర్వహణ మినహా అభివృద్ధికి యూనివర్శిటీలు నోచుకోవు.ప్రజా ప్రభుత్వం ఎలా ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేస్తుందో తెలపాలని ఎస్ఎఫ్ఐ ప్రశ్నిస్తుంది.రాష్ట్రంలో గత బిఆర్ఎస్ పాలనలో యూని వర్శిటీలు దెబ్బతిన్నాయి.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మెస్, భవనాలు, ఖాళీల భర్తీ, మౌళిక సదుపాయాలు కల్పిస్తామని ప్రతి యూనివర్శిటీకి అభివృద్ధికి నిధులు ఇస్తామని చెప్పారు. ఉస్మానియాకు 1000కోట్లు,మహిళ యూనివర్శిటీ అభివృద్ధి కోసం,500 కోట్లు నిధులు నిర్వహణ,బాసర ఐఐటి అభివృద్ధి,అలాగే ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లా కేంద్రాలలో నూతన యూనివర్శిటీలు కోసం కాంగ్రెస్ హామీ ఇచ్చింది.కానీ యూనివర్శిటీలు అభివృద్ధి కోసం 500కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుంది.రాష్ట్రంలో ఉన్న 11 రాష్ట్ర యూనివర్శిటీలకు కనీసం నిర్వహణకు కూడా నిధులురావు. ఒక్కఉస్మానియా యూనిర్శిటీకే 350 కోట్లు పైగా నిర్వహణకు అవసరం.కాకతీయ, మహాత్మాగాంధీ, తెలంగాణ,శాత వాహన, జెఎన్టీయుహెచ్, ఫైన్ ఆర్ట్స్,మహిళా యూనివర్శిటీ, అగ్రికల్చర్ యూనివర్శిటీ, వెటర్నరీ, హార్టీకల్చర్ లాంటి వాటికి నిధులు కేటాయింపులు లేవు.తమ మేని ఫెస్టోలో ఇచ్చిన హామీలు ప్రకారం బాసర ట్రిబుల్ ఐఐటీల లాగా మరో రెండు కేటాయిస్తామని చెప్పి వాటి గురించి కూడా ప్రస్తావన లేదు.పాఠ శాల విద్యారంగ లో ఖాళీలు భర్తీ, మధ్యాహ్న భోజనం నిధులు,ఏకోపాధ్యాయ పాఠశాలలు,నూతన భవనాలు,లైబ్రరీ, ముత్రశాలలు,మౌళిక సదుపాయాలు కోసం ఈ నిధులు సరిపోవని ఎస్ఎఫ్ఐ భావిస్తోంది. గురుకులాలు నిర్మాణం కోసం కూడా కనీస నిధులు లేవు ఇప్పటికే రాష్ట్రంలో 800 పైగా గురుకులాలకు స్వంత భవనాలు లేవని, ఉన్న గురుకులాలు కూడా సరైన మౌళిక సదుపాయాలు లేవు. ఈబడ్జెట్లో గత ఆరేళ్ళ నుండి పెండింగ్ ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్ మెంట్స్ 7 వేల కోట్ల పైగా పెండింగ్ లో ఉన్నాయి.వాటికి విడుదల కోసం నిధులు కేటాయించలేదు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని ప్రకటన చేసిన స్పష్టమైన నిధులు లేవు. అందుకే ఈ ప్రభుత్వం గత ప్రభుత్వం లాగా కాకుండా 15 శాతం పైగా నిధులు విద్యారంగానికి కేటాయిస్తామని చెప్పి 7.3శాతం నిధులు మాత్రమే కేటాయించారు.విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టి నియోజకవర్గానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల హామీ కూడా ఎలాంటి చర్చ లేదు.తక్షణమే బడ్జెట్ సవరించి విద్యారంగానికి నిధులను పెంచి ప్రభుత్వ విద్యారంగాని అభివృద్ధి చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందని ఎస్ఎఫ్ఐ నెక్కొండ మండల కార్యదర్శి బానోత్ వినోద్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు అండగా నిలిచిన బడ్జెట్

**- పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్,తెలంగాణ ప్రదేశ్ కిసాన్ కాంగ్రేస్ రాష్ట కో ఆర్డినేటర్**

**తొలి అక్షరం/నెల్లికుదురు,జూలై26:** అన్నదాతలకు అండగా నిలిచిన బడ్జెట్ కేటాయింపులు ప్రవేశ పెట్టడం కాంగ్రెస్స్ పార్టీకే సాధ్యమని తెలంగాణ ప్రదేశ్ కిసాన్ కాంగ్రెస్స్ రాష్ట్ర కో ఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్యగౌడ్ అభివర్ణించారు.శుక్రవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ…ఇటివల ముఖ్యమంత్రి ఎనుమముల రేవంత్ రెడ్డి సారథ్యంలో ఆర్థిక మంత్రి భట్టివిక్రమార్క నేతృత్వంలో ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేయటం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,మంత్రివర్గానికి కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలుపుతూ ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర బడ్జెట్లో 25శాతం వ్యవసాయానికి నిధులు కేటాయించడం ఇది రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని నిరూపించిందన్నారు.గత ప్రభుత్వం వాస్తవానికి దూరంగా బడ్జెట్ కేటాయింపు చేసేదని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వాస్తవానికి దగ్గరగా ఉందన్నారు.గత ప్రభుత్వ రుణమాఫీకి ప్రతి బడ్జెట్లో పేరుకే నిధులు కేటాయించి వాటిని ఖర్చు చేయలేదని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రభుత్వంకేటాయించిన ప్రతి పైసా వెంటనే రైతులకు అందిస్తుందన్నారు.కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వంచిత్తశుద్ధితోరైతురుణమాఫీకి పెద్దపీటవేసిందన్నారు.ఎన్నికల ముందు చెప్పినట్టుగా వ్యవసాయ కూలీలకు వరి పంటబోనస్ కి ఈబడ్జెట్లో నిధులు కేటాయించి ఇది రైతు ప్రభుత్వం మనినిరూపించుకున్నదన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వానికి రాష్ట్ర రైతులతరఫున కృతజ్ఞతలు తెల్పుతున్నాన్నారు.



# అంతరాలు లేని సమాజ నిర్మాణమే సీపీఐ ధ్యేయం

**- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు**

**- నెక్కొండలో సీపీఐ రాజకీయ శిక్షణా తరగతులు ప్రారంభం**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూలై26:** అంతరాలు లేని సమాజ నిర్మాణమే సీపీఐ ధ్యేయం అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు.శుక్రవారం నర్సంపేట నియోజకవర్గ సీపీఐ రాజకీయ,సైద్ధాంతిక శిక్షణా తరగ తులు నెక్కొండ మండల కేంద్రంలో ప్రారంభమయ్యాయి.ఈ శిక్షణా తరగతుల ప్రారంభ కార్యక్రమానికి మండల కార్యదర్శి కందిక చెన్నకే శవులు అద్యక్షత వహించగా తక్క ళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు....ప్రస్తుత పెట్టుబడిదారీ దోపిడీ వ్యవస్థలో పేదలు,ధనికుల మధ్య తారతమ్యం పెరుగుతూ పోతున్నదని,అయినా పాలకులు పేదల అభివృద్ధిని,విస్మ రించి కార్పొరేట్,పెట్టుబడిదారీ శక్తుల కోసమే పని చేస్తున్నారని అన్నారు.ఒకే దేశంలో ఒకేసారి స్వాతంత్ర్యం వచ్చిన ప్రజల మధ్య రోజూవారి ఆదాయం వ్యత్యాసం వేల రెట్లు ఎక్కువగా ఉందని, ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదన్నారు. ఈ క్రమంలో దేశంలోని భూర్జువా రాజకీయ పార్టీలు కులం, మతం పేరుతో ప్రజలను విభజించి పాలిస్తూ దోపిడీ పై తిరుగుబాటు చేయకుండాఅడ్డుకుంటున్నాయన్నారు. ఈ తరుణంలో ప్రస్తుత రాజకీ య పరిస్థితుల్లో వామపక్షాలు బలో పేతం కావాల్సిన అవసరం.ఉంద న్నారు. కులం, మతం పేరుతో రాజకీయ లబ్ధి పొందాలని చూసే పార్టీలకు కాలం చెల్లిందన్నారు. లౌకిక దేశమైన భారత దేశంలో మత రాజకీయాలు, మతోన్మాద శక్తులు అంతరించిపోక తప్పదని అన్నారు. కేంద్రంలో గత పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు మేలు చేకూర్చేందుకే పని చేసిందని,తిరిగి మరోసారి వారి అండతోనే అధికారంలోకి వచ్చి వారి మేలుకోసమే పనిచేస్తున్నదని విమర్శించారు.పేదలు,మధ్య తరగతి వర్గాల ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని అన్నారు. దళితుల,గిరిజనుల, మైనారిటీలపై బీజేపీ పాలిత రాష్ట్రాలలో దాడులు పెరిగాయని, చివరకు రాజ్యాంగం, ప్రజాస్వామ్య వ్యవస్థలను కూడా ధ్వంసం చేసే ప్రయత్నం చేశారన్నారు.కమ్యూనిస్టులు, లౌకిక శక్తులతోనే ప్రజాస్వామ్య,రాజ్యాంగ రక్షణ సాధ్యమని, గడిచిన లోక్ సభ ఎన్నికలలో దేశ ప్రజలు మోడీ కి గుణపాఠం చెప్పినా ఆయన వైఖరిలో ఎలాంటి మార్పు రాలేదని అన్నారు.కేంద్రంలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఇందుకు నిదర్శనం అని,తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో తీరని ద్రోహం తలపెట్టినా బీజేపీ ఎంపీలు, నాయకులు వంత పాడడం శోచనీయమన్నారు. తెలంగాణ విభజన హామీలు నెరవేర్చకున్నా కేంద్ర ప్రభుత్వానికి భజన చేస్తున్న బీజేపీ నాయకులు తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పక తప్పదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి కి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.పేదలు,కష్ట జీవుల కోసం రానున్న రోజులలో పార్టీ బలోపేతానికి సీపీఐ, ప్రజాసంఘాల నాయకులు కృషి చేయాలని కోరారు. సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి,రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్,జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాష్ మిషా, జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కపెల్లి రమేష్,బుస్సా రవీందర్, జిల్లా సమితి సభ్యులు ఆరెల్లి రవి, మియాపురం గోవర్ధన్, గడ్డం యాకయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దిడ్డి పార్థసారథి,లాదెళ్ల శరత్,మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పాలక కవిత, అయితే యాకోబు ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరేష్, దామర కృష్ణ,మైధం యాకయ్య,నీరెటి రజితలు పాల్గొన్నారు.

# ఎస్హెచ్సిపిసి నూతన మండల అధ్యక్షుడిగా కట్ల మోహన్ రెడ్డి

**- ప్రధాన కార్యదర్శిగా నూనె అశోక్**




**తొలి అక్షరం/చెన్నారావుపేట(నర్సంపేట),జూలై26:** నర్సంపేట మండలం సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ మండల అధ్యక్షుడిగా కట్ల మోహన్ రెడ్డి (భానొజీపేట) ప్రధాన కార్యదర్శిగా నూనె అశోక్ (రాజుపేట) ఉపాధ్యక్షులుగా పుట్ట సురేష్ (మాదన్నపేట)సహాయ కార్యదర్శిగా మారేపల్లి విజేందర్ (నాగూర్ల పల్లె )లను నర్సంపేట మండల కమిటీగా జిల్లా అధ్యక్షుడు కాటా కుమారస్వామి జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నెం వీరేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ…నర్సంపేట డివిజన్ లోని ఆయా మండలాలలో సమాచార హక్కు చట్టంపై పౌరులకు అవగాహన కల్పించుటకు తమ వంతు బాధ్యతగా ప్రతి మండలంలో కమిటీలు వేసి పౌరుల మానవ హక్కులను కాపాడుటకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల అధ్యక్షుడు గూడపు అమరేందర్,ప్రధాన కార్యదర్శి నమీండ్ల రమేష్,ఉపాధ్యక్షుడు మనుబోతుల శివకుమార్, కార్యదర్శి దార కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# 250 పడకల హస్పటల్ని సందర్శించిన డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



**తొలి అక్షరం/చెన్నారావుపేట(నర్సంపేట)జూలై26:** నర్సంపేట నియోజకవర్గ పరిధిలోని 250 పడకల హస్పటల్,మెడికల్ కాలేజీని సందర్శించిన వరంగల్ జిల్లా బిజెపి నాయకులు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వద్దేపల్లి నరసింహ రాములు వరంగల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్ నర్సంపేట పట్టణంలోని పాకాల రోడ్ దామర చెరువు దగ్గర నిర్మించిన250పడకల హాస్పిటల్,మెడికల్ కాలేజీని నేషనల్ హెల్త్ మిషన్( ఎన్ హెచ్ ఎం)ద్వారా 63.33 కోట్లతో విడుదలైన నిధులతో నిర్మించిన హాస్పిటల్ ను పర్యవేక్షించిన బిజెపి నాయకులు భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా నాయకులు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ..ఈ ప్రభుత్వ హాస్పిటల్ మరియు మెడికల్ కాలేజీలో రిక్రూట్ మెంట్ పారదర్శకంగాజరగాలని అధికారులతో మాట్లాడి నియోజక వర్గ ప్రజలకు భూములు కోల్పోయిన రైతుల కుటుంబాలకు ఈ రిక్రూట్ మెంట్ లో స్థానం కల్పిం చాలని డిమాండ్ చేయడం జరిగింది.అలాగే నవోదయ అవుట్ సోర్సింగ్ ద్వారా రిక్రూట్ మెంట్ లో అవక తవకలుజరుగుతున్న విషయం తె లుసుకొ ని సంబంధిత అధికారులతో మాట్లాడి పారదర్శకంగా జరగాలని కోరడమైనది. వివిధ విభాగాలలో ఖాళీగా వున్న 110 పోస్టులను నర్సంపేటలో స్థానికంగా అర్హత కలిగిన యువతి యువకులను రిక్రూట్ మెంట్ చేసుకోవాలని అధికారులను కోరడమైనది.32 పోస్టులకు రిక్రూట్ మెంట్ ఎలా చేశారు అని అధికారులను నిలదీసి సంబంధిత రిక్రూట్మెంట్ వివరాలు తెలపాలని అన్నారు.నర్సంపేట నియోజకవర్గ అర్హత కలిగిన నిరుద్యోగ యువతి యువకులకు ఈ హాస్పిటల్ మెడికల్ కాలేజీలో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.రిక్రూట్ మెంట్ విషయంలో ఏజెన్సీ చేసిన అవక తవకలపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో భారీ నిరసన కార్యక్రమం చేస్తామని తెలియ జేయడం జరిగింది. నర్సంపేట పట్టణ బిజెపి అధ్యక్షులు శీలం రాంబాబు గౌడ్,2వ వార్డు కౌన్సిలర్లు జుర్రు రాజు యాదవ్,17వ వార్డ్ కౌన్సిలర్ గోల్యానాయక్,నర్సంపేట పట్టణ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి కబడ్డి క్రీడాకారుడు కన్నుమూత



**తొలి అక్షరం/కురవి,జూలై26:** మహబూబాద్ జిల్లా మాదావ పూర్ గ్రామానికి చెందిన నూకల యాదగిరి వరంగల్ కబడ్డీ టీం కెప్టెన్ గా ఎన్నో పథకాలు సాధించిన వ్యక్తి కుతకెళితే పక్కాగా పాయింట్ తెచ్చే వ్యక్తి,జిల్లా కబడ్డీ అధ్యక్షుడైన మద్ది వెంకటరెడ్డి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# నూతన చట్టాలు సైబర్ క్రైమ్స్, మూఢనమ్మకాలు బాల్య వివాహాల పైన అవగాహన సదస్సు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూలై26:** ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశానుసరంగా అడిషనల్ ఎస్పీ చెన్నయ్య ఆధ్వర్యంలో చిన్నగూడూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో నూతన చట్టలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.చిన్న గూడూరు ఎస్ఐ ఝాన్సీ షీ టీం ఎస్సై సునంద,జిల్లా కళాజాత బృందంతో కలిసి అవగాహన కల్పించడం జరిగింది.నూతన చట్టాలు,షీ టీం గురించి వివరిస్తూ విద్యార్థులందరూ న్యూ క్రిమినల్ లా అండ్ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అపరిచిత వ్యక్తులతో ఫోన్ కాల్స్ గాని వాట్సాప్ కాల్ గాని మాట్లాడవద్దని అపరిచిత వ్యక్తులు కానీ అపరిచిత గ్రూపుల నుండి వచ్చినటువంటి అపరచిత లింకులను ప్రెస్ చేయవద్దని వివరిస్తూ ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వెంటనే 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని,దీనిలో భాగంగా మహిళలు ఆపద సమయంలో డయల్100,షీ టీమ్ నెంబరుకు సంప్రదించాలని ఆడవాళ్ళు ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడు ఏదైనా సమస్య వచ్చినపుడు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి టీ - సేఫ్ ఆప్(ట్రావెల్ సేఫ్) ను ప్రతి ఒక్క మహిళ ఉపయోగించుకోవాలని,ఏదైనా సమస్య వచ్చినప్పుడు మౌనంగా భరించ కుండా ముందుకు వచ్చి షీ టీమ్ ని సంప్రదించి వారి సమస్యలను పరిష్కరించుకొవాలని తెలపడం జరిగినది.ప్రత్యేకంగా చిన్న పిల్లలకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ మీద అవగాహన కల్పించాలని అవసరమైన ఆత్మ రక్షణ విద్యలను నేర్చుకోవాలి అని సోషల్ మీడియా ను వాడుతున్న వారు వాటి పరిధి ని తెలుసు కోవాలని అపరిచిత వ్యక్తులతో మాట్లాడరాదని,ఒక వేళ సోషల్ మీడియా లో హరాస్మెంట్,సైబర్ క్రైమ్ కు గురి అయితే తక్షణమే షీ టీమ్ కానీ,పోలీసులకు కానీ సంప్రదించాలని తెలియపర్చనైనది.షీ టీంను సంప్రదించడానికి క్యూఆర్ కోడ్ విధానాన్ని ఫేస్ బుక్,టిట్టర్, ఇంస్టా గ్రామ్ ఉపయోగించుకోవాలని అలాగే సోషల్ మీడియా లో కూడా షీ టీం ను సంప్రదించవచ్చని తెలియచేయడం జరిగినది.ఇంకా మానవ అక్రమ వివాహ రవాణా, ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ క్యూఆర్ కోడ్ పిటిషన్ మరియు సైబర్ నేరాల అండ్ సైబర్ సెక్యూరిటీ సేవలు,1930, మరియు ఫోక్సో చట్టాల గురించి బాల్య గురించి 180మంది విద్యార్థినీలకు అవగాహన కల్పించడం ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా అమ్మాయిలు వివిధ గ్రామాల నుండి వస్తుంటారు. ఎవరిని గుడ్డిగా నమ్మొద్దని తమ వ్యక్తిగత విషయాలను వ్యక్తిగత ఫోటోలని సోషల్ మీడియాలో గాని, ఇతరులకు గాని షేర్ చేయొద్దని.. అట్టి ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉంటుంది, కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఎవరైనా అలా బ్లాక్మెయిల్ చేసినట్లయితే పరువు పోతుందని భయపడకుండా షీ టీమ్ ని సంప్రదించాలని... షీ టీం కి కంప్లైంట్ చేసినట్లయితే కంప్లైంట్ యొక్క వివరాలు గొప్యం గా ఉంచబడతాయని, బాధితురాలు షీ టీమ్ ఆఫీస్ కి రాలేని పక్షంలో షీ టీం సభ్యులే వారి దగ్గరికి వెళ్తారని కావున ఎలాంటి భయం లేకుండా కంప్లైంట్ చేయాలని, షీ టీమ్ వాట్స్ అప్ నంబర్స్ 8712656935, 7901142009 కి తెలియచేసిన చో తగిన చర్య తీసుకుంటామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ కళాజాత బృందం సభ్యులు రాజు, సతీష్ ,జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ హెచ్ఎం రవికుమార్ వారి అధ్యాపక సిబ్బంది,షీ టీం సిబ్బంది రమేష్ మరియు పార్వతి,భరోసా లీగల్ అడ్వైజర్ సాహిత్య తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్లో గిరిజనులకు అన్యాయం: జాటోత్ అనిల్ నాయక్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూలై26:** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్లో గిరిజన సంక్షేమానికి భారీగా పెంచినట్టు అంకెలు గారడి చేసి గిరిజనులకు తీవ్ర అన్యాయం చేసిందని టేకులకుంట తండా గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జాటోత్ అనిల్ నాయక్ ఒక ప్రకటనలో ఆరోపించారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రసంగంలో అవాస్తవాలు మాట్లాడారాని అన్నారు. గిరిజన సంక్షేమానికి గతేడాది 7273 కోట్లు కాగా ఈ ఏడాది బడ్జెట్లో 2 13000 కోట్లు కేటాయిం చినట్టు చెప్పడం పార్లమెంటు సాక్షిగా గిరిజన సమాజాన్నితప్పుదోవ పట్టించడమేనని విమర్శించారు. గతేడాది బడ్జెట్లో 12461 కోట్లు కేటాయించిన వాస్తవాన్ని చెప్పకుండా సవరించిన అంచనా 7273 కోట్లు మాత్రమే చెప్పి అంకెల గారడీకి పాల్పడిందన్నారు. గిరిజనుల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించామని నమ్మించే ప్రయత్నం చేసిందన్నారు. కేవలం 539 కోట్లను మాత్రమే పెంచి ఈ ఏడాది బడ్జెట్లో 13 వేల కోట్లు కేటాయించిందని తెలిపారు. గిరిజన తెగల్లో నిరుద్యోగం, ఉపాధి లేమి తీవ్రస్థాయిలో పెరిగిన నేపథ్యంలో వారికి ఎన్ఎస్ఎఫ్డీసి ద్వారా ఆర్థిక అభివృద్ధికి రుణాలు ఇచ్చి తోడ్పడాల్సిన కేంద్ర ప్రభుత్వం అరవకరానిధులతో మరింత పేదరికంలోకి నెట్టే విధంగా ఉందన్నారు. ములుగులో గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఎన్నికల ముందు గొప్పగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం భవనాలు, ఉద్యోగులు, విద్యార్థులకు ప్రవేశాలు కల్పించకుండానే బడ్జెట్లో ఒక్క రూపాయి కేటాయించకుండా సెంట్రల్ యూనివర్సిటీ గ్రాంట్లలో విలీనం చేశామని చెప్పడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు. గిరిజన ప్రాంతంలో ఏర్పాటు చేస్తామన్న బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని నిర్మించలేమని చేతులెత్తేయడం గిరిజనులకు ద్రోహం చేయడమేనని అన్నారు. గిరిజన తెగల ఉనికికే ప్రమాదం ఏర్పడుతున్న నేపథ్యంలో అత్యంత వెనుకబడిన గిరిజన తెగల అభివృద్ధికి గత బడ్జెట్లో 256 కోట్లు కేటాయించగా ఈ ఏడాది బడ్జెట్లో కేవలం 20 కోట్లు మాత్రమే కేటాయించడం అత్యంత విషాదకరమైన అంశమని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చిన గత పదేళ్లకాలంలో గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఒక్క కొత్త పథకాన్ని ప్రకటిం చకపోగా కేంద్ర బడ్జెట్లో గిరిజనుల జనాభా నిష్పత్తి ప్రకారం కేటాయించిన సబ్ ప్లాన్ నిధులను సైతం దారి మళ్లించిందని ఆరోపించారు. సబ్ ప్లాన్ కు గత బడ్జెట్లో 102 కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో 1 లక్షా 19 వేల కోట్లు కేటాయించగా ఇందులో కేవలం 25 శాతం నిధులను మాత్రమే ఖర్చు చేసి మొత్తం ఖర్చు చేశామని దొంగ లెక్కలు చూపుతున్నారన్నారు. ఈ ఏడాది సబ్ ప్లాన్ కింద 1 లక్షా 24 వేల కోట్లు కేటాయించిందని సబ్ ప్లాన్ నిధులు నేరుగా గిరిజనుల అభివృద్ధికే ఖర్చు చేయాలని ఇతర జనరల్ పథకాలకు దారి మళ్లించకూడదని రాజ్యాంగ నియమాలు ఉన్న వాటిని పరిగణలోకి తీసుకోకుండా కార్పొరేట్లకు రాయతీలు ఇవ్వడానికి వేలకోట్లు దారి మళ్లిస్తున్నదని అన్నారు.

# మండల బిజెపి కార్యవర్గ సమావేశం

**- మండల అధ్యక్షులు కర్ణాకర్**

**తొలి అక్షరం/నర్సింహులపేట, జూలై 26:** మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు కరుణాకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మానుకోట జిల్లా ఉపాధ్యక్షులు వెలుకూచి నాగయ్య శాస్త్రి పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు సాధ్యం గాని హామీలను మోసపూరితంగా గద్దెనెక్కి తెలంగాణ ప్రజలను మోసం చేశారన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రజల పరిస్థితి ఇప్పుడు ఎలా ఉందంటే పెనం నుంచి పొయ్యిలో పడ్డ మాదిరిగా ఉంది కొడంగల్ నియోజకవర్గానికి మాత్రమే 1400 కోట్లను కేటాయించి మిగతా నియోజకవర్గాలకు అన్యాయం చేశారన్నారు మరి ముఖ్యమంత్రి కొడంగల్ నియోజకవర్గం లేకపోతే తెలంగాణ రాష్ట్రానికి మొత్తానికి ముఖ్యమంత్రి తేల్చుకోవాలన్నారు పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ పార్టీని భూత్ స్థాయిలో పటిష్టం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు అనంతరం పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు కరుణాకర్ గౌడ్ మాట్లాడుతూ మండలంలో ఆరోగ్యం పడకేసిందన్నారు కనీసం పి హెచ్ సి సదుపాయం లేక మండల ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారు వైద్యాధికారి స్పందించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు అలాగే నర్సింహులపేట మండల కేంద్రంలో ప్రతి శనివారం సంత ఉంటుంది కాబట్టి విక్రయదారులకు సరైన భవన సముదాయం లేదు కాబట్టి వారు రోడ్డుమీదనే సంత నిర్వహించడం జరుగుతుంది. కాబట్టి ప్రయాణికులు తీవ్ర అసౌకర్యాలకు గురవుతున్నారు ఇట్టి విషయాన్ని మండల అధికారులు గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ ఇంచార్జ్ భూక్యా సంగీత అసెంబ్లీ కన్వీనర్ బల్లూరి వెంకట్ రెడ్డి ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి గూడెల్లి సంజయ్ మండల ఉపాధ్యక్షులు నెలకుర్తి సత్యనారాయణ రెడ్డి ప్రధాన కార్యదర్శులు మెరుగు యాకయ్య సూరబోయిన సతీష్ నాయకులు భూక్య వాసు వశిష్ట పొడుపు కంటి ఆంజనేయులు కుమారస్వామి,కార్యకర్తలు పాల్గొన్నారు.



# కార్గిల్ దివాస్ సందర్భంగా తొరూర్ డివిజన్ కేంద్రంలో కాగడాల ర్యాలీ

**- బీజేవైఎం తొర్రూర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో**

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సిరికొండ సంపత్**

**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూలై26:** తొర్రూరు డివిజన్ కేంద్రంలో బీజేవైఎం తొర్రూరు పట్టణ అధ్యక్షుడు కాగు నవీన్ ఆద్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి వివేకానంద సెంటర్ వరకు కాగడాల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో బీజేవైఎం మానుకోట జిల్లా అధ్యక్షుడు సిరికొండ సంపత్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 1999 సంవత్సరంలో దాయాది పాకిస్థాన్ దొంగ చాటుగా భారత సరిహద్దు దాటి లోపలికి వచ్చి భారత భూభాగాన్ని ఆక్రమించాలనే కుట్రకు పాల్పడడంతో భారత సైన్యం ఆ కుట్రలను తిప్పి కొట్టి వీరోచితంగా పోరాడి పాకిస్థాన్ ను చిత్తు చిత్తుగా ఓడించి తరిమి తరిమి కొట్టి నేటికీ 25సం""లు పూర్తయిన ఈసందర్భంగా వీర జవాన్లకు నివాళులు అర్పించాలని బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కాగడాల ర్యాలీ చేపట్టిందని అన్నారు అదేవిధంగా యువత కార్గిల్ అమర వీరుల స్ఫూర్తితో సైన్యం లో చేరి భరతమాత సేవలో పునరంకితం కావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి ,బీజేవైఎం,ఏబీవీపి నాయకులు పల్లె కుమార్ రచ్చ కుమార్ పైండ్ల రాజేష్ బొచ్చు సురేష్ గడల శేఖర్ మంగళపల్లి యాకయ్య ఆర్.రాజ్ కుమార్ గట్టు రాంబాబు గట్ల భరత్ జలగం రవి గంగధారి సిద్దు విష్ణు వర్ధన్ చారి నడిగడ్డ సందీప్ నూకల నవీన్ ఛలపతి రాజ్ విజయ్ కుమార్ సంతోష్ శివసాయి శ్రీనాథ్ శివ భాస్కరా చారి ముకేష్, పెండ్యాల గణేష్ సుమన్ శ్రీనివాస్ చారి జగదీష్ రాంమూర్తి తేజస్ తదితరులు పాల్గొన్నారు.



# దళిత రత్న అవార్డు అందుకున్న జయపురం ఉప్పలయ్య



**తొలి అక్షర/నర్సింహులపేట,జూలై26:** హైదరాబాదుకు చెందిన ప్రగతి ఫౌండేషన్ అధినేత డాక్టర్ వి.ఆర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో దళిత రత్న అవార్డును మండలంలోని జయపురం గ్రామానికి చెందిన మందుల ఉప్పలయ్య అందుకున్నారు.అవార్డు వరించినందుకు అతిథులు ఆయనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.సామాజిక ఉద్యమ నాయకుడు నీతి నిజాయితీ కలిగినటువంటి వ్యక్తిత్వం, నిష్కపటంగా అందరితో కలివిడిగా, తను ఎక్కడ అన్యాయం జరిగినా, అణిచివేత జరిగినా, అంట రాని తనానికి వ్యతిరేకంగా, సామాజిక సాంస్కృతిక రంగాల్లో తన పాత్రను పోషించడంతో దళిత రత్న అవార్డు వరించింది.ఈ అవార్డు అందుకోవడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు ప్రత్యేక గుర్తింపును ఇస్తుందని మాజీ ఎంపిటిసి మారపంగు వెంకన్న, యాకయ్య అభినందించారు.ఈ కార్యక్రమంలో సినీ ప్రముఖులు వివిధ కళా రంగాలకు సంబంధించిన నాయకులు,స్థానికులు మారపంగు వెంకన్న,మాజీ ఎంపిటిసి, ధర్మసమాజ్ పార్టీ జిల్లా ఇన్చార్జ్ రాపాక సుధాకర్,అంబేద్కర్ ఇష్ట యాకన్న,మందుల నరేష్, ధర్మారాపు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- మహబూబాద్ జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కాలేరు శివాజీ**



**తొలి అక్షరం/ఇనుగుర్తి,జూలై26:** కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు సంక్షేమ ప్రభుత్వ పాలనకు నిదర్శనంగా రాష్ట్ర బడ్జెట్ తో మరోసారి రైతుల మహబూబాద్ జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కాలేరు శివాజీ అన్నారు. రాష్ట్రంలో గురువారం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో రైతు సంక్షేమానికి పెద్ద పీట వేయడంతో పాటు, ప్రజా పాలన ధ్యేయంగా సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అనుకూల బడ్జెట్ ప్రవేశపెట్టడంతో రైతులు ప్రజలు జేజేలు కొడుతున్నారని కాలేరు శివాజీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. రైతుల శిరకాల వాంఛ రుణమాఫీ ఏక కాలంలో మొదటి దశగా లక్ష, రెండవ దశ లక్షన్నర, మూడవ దశలో రెండు లక్షల రుణమాఫీ చేయడంతో ముఖ్యమంత్రికి తమ పార్టీ నేతృత్వంలో పాలాభిషేకాలు చేయడం జరుగుతుంది అన్నారు రుణమాఫీ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒకేసారి 31 వేల కోట్లను, ప్రస్తుత బడ్జెట్లో రైతు సంక్షేమం కోసం71 వేల కోట్ల బడ్జెట్ను పెట్టడం పట్ల రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారని శివాజీ పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు ప్రజలు ఎప్పటికీ అభిమానం కొనసాగిస్తామని అన్నారు.

# పాఠశాల విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ

**తొలి అక్షరం/కేసముద్రం,జూలై26:** పాఠశాల విద్యార్థులకు రాగి బెల్లం పౌడర్ పంపిణీ చేస్తున్న శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ ఫౌండర్ సద్గురు మధుసూదన్ సాయి పుట్టినరోజు సందర్భంగా మండలంలోని పాఠశాల విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేయనైనది. అందులో భాగంగా జెడ్ పి హెచ్ ఎస్, కేసముద్రం విలేజ్ పాఠశాల విద్యార్థులకు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు చీకటి వెంకట్రాం నర్సయ్య చాక్లెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు చీకటి వెంకట్రామ్ నరసయ్య మాట్లాడుతూ శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ తరఫున పిల్లలందరికీ గత సంవత్సరం నుండి రాగి జావా బెల్లం పౌడర్ అందజే స్తున్న ట్రస్ట్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ట్రస్ట్ ఫౌండర్ సద్గురు మధుసూదన్ సాయి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి సేవలు అమోఘమని కొనియాడారు. పాఠశాల ఉపాధ్యాయులు గొట్టం రోజా రాణి, కె రమేష్, జె శిరీష, ఎస్ సుధాకర్, యు సుజాత, ఉమా శంకర్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# రోడ్లపై గుంతలు పూడ్చిన పోలీసులు, లయన్స్ క్లబ్



**తొలి అక్షరం/కేసముద్రం,జూలై26:** కేసముద్రం పోలీస్ స్టేషన్ ప్రాంతం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు రోడ్లపై ఏర్పడిన గుంతలను లయన్స్ క్లబ్ సభ్యుడు దాసరి అశోక్ సహకారంతో ఎస్ఐ మురళీధర్ రాజ్ గుంతలను పూడ్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మురళీధర్ రాజ్ మాట్లాడుతూ 15 రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్లపై గుంతలు ఏర్పడ్డాయని, వీటిని పూడ్చేందుకు సహకరించాలని కోరడంతో స్థానిక లయన్స్ క్లబ్ ముందుకు వచ్చినట్లు తెలిపారు. సుమారు రూ.30వేల విలువైన మొరాన్ని తరలించి రోడ్డుపైనున్న గుంతలను పూడ్చినట్లు తెలిపారు. ప్రజల సౌకర్యార్థం అడిగిన వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతుకు సహకరించిన లయన్స్ క్లబ్ కు ఎస్ఐ కృతజ్ఞతలు తెలిపారు.ఏఎస్ఐలు కృష్ణమూర్తి, సుధాకర్, క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ డాక్టర్ కె చంద్రశేఖర్, పాస్ట్ జడ్పీలు చందా గోపి, ఊకంటి యాకూబ్ రెడ్డి, యర్నం శ్రీరాములు, కోశాధికారి లక్కాకుల సత్యనారాయణ, సభ్యులు చింతా కర్ణాకర్, పరాంకుశం శ్రీహరి, కట్కూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సీజన్ వ్యాధుల నేపథ్యంలో ప్రత్యేక చొరవ చూపిన పంచాయతీ కార్యదర్శి






**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూలై26:** రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వ్యాపించడంతో ముందు జాగ్రత్తగా గ్రామంలో ప్రత్యేక చొరవ తీసుకొని పరిసరాల పరిశుభ్రత తో పాటు వ్యక్తిగత పాటించాలని ప్రతి ఒక్కరికి తెలియజేస్తూ గ్రామంలో హెల్త్ క్యాంప్ ఏర్పాటుచేసిన పంచాయతీ కార్యదర్శి రమ్య గ్రామంలో ముందుగానే వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని తెలుసుకొని పంచాయతీ సిబ్బందితో అను నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతూ ఎప్పటికప్పుడు ప్రజల ఆరోగ్య పరిస్థితిపై పై అధికారులకు తెలియజేస్తూ గ్రామంలో శుక్రవారం ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ప్రభుత్వ అధికారుల ద్వారా నిర్వహించారు సీజనల్ వ్యాధులు వ్యాపించిన వారిని వైద్యుల పరిశీలించి ఔషధాలతోపాటు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు సూచించారు. గ్రామాల్లో ఒక డెంగు కేసు నమోదు కాగా మెరుగైన వైద్యం అందించేందుకు డెంగ్యూ కేసును గుర్తించి ఖమ్మం తరలించినట్లు వెల్లడించారు. ఎప్పటికప్పుడు గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతూ గ్రామ ప్రజల సంరక్షణ బాధ్యతలు తీసుకున్నానని ఆమె తెలియజేశారు.

# హలో మాల.. ఛలో ఢిల్లీ

**- కార్యక్రమాన్ని జయప్రదం చేయండి**

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూలై26:** జాతీయ మాలమహానాడు ఆద్వర్యంలో అగస్టు 7,8,9 తేదీలలో జరుగు హలో మాల.. చలో ఢిల్లీ.. కార్యక్రమాన్ని పార్లమెంట్ స్ట్రీట్ లో సామాజిక చైతన్య దీక్షలు జరుగుతాయని ఖమ్మం టౌన్ మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం మల్లయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలపై ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర జరుగు జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో నిరసన దీక్షలో పాల్గొని జయప్రదం చేయాలని భారీగా తరలి రావాలని కార్యకర్తలకు పేరం మల్లయ్య పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షులు గుంతేటి వీరభద్రయ్య, ఖమ్మం టౌన్ ఉపాధ్యక్షులు తలారి రాధాకృష్ణ, కుమ్మరి వీరబాబు, ఫిరంగి శ్రీనివాస్, కొట్టె నరేందర్, ఫిరంగి నరసింహారావు, ఫిరంగి మంగయ్య, మహిళా నాయకురాలు కాశీమల్ల భవాని, జిల్లా యువజన నాయకులు కొప్పుల ఉపేందర్‌లు పాల్గొన్నారు.



# సర్పంచ్‌గా బరిలోకి రంగం సిద్ధం చేసిన సూరబోయిన ఉప్పలయ్య

**- ఆగస్టు నెలలో ఎన్నికల కోడ్ వచ్చే అవకాశంతో పోటీకి సిద్ధం - పార్టీ ఏదైనా సమర్థత కలిగిన నాయకుడిగా గుర్తింపు - గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో ఎనలేని కృషి - రాబోయే ఎన్నికల్లో గెలుపు గుర్రాలకే మొదటి ప్రాధాన్యత ఇచ్చే అవకాశం - గతంలో ఎంపీటీసీగా ఉప సర్పంచ్ గా చేయడం బీఫామ్ రావడానికి కలిసి వచ్చే అంశాలు**

**తొలిఅక్షరం/మరిపెడ,జూలై26:** త్వరలో జరగనున్న సార్వత్రిక స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిపి లక్ష్యంగా గెలుపు గుర్రాలకే టికెట్లు కేటాయించనుంది అందులో భాగంగా మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం, గుండెపోటు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురబోయిన ఉప్పలయ్య కి కాంగ్రెస్ పార్టీ బీఫామ్ ఇచ్చి అభ్యర్థిగా ప్రకటించడం ద్వారా గెలుపు అవకాశాలు సులభంగా ఉంటాయని ప్రతిపక్ష నాయకులకు సులభంగా చెక్ పెట్టవచ్చని పార్టీ శ్రేణులు గ్రామ నాయకులు భావిస్తున్నట్టుగా తెలుస్తోంది గతంలో ఒకసారి ఎంపీటీసీగా గ్రామానికి సేవలు అందించిన అనుభవం ఒకవైపు పోయినసారి ఉప సర్పంచ్ గా కూడా సేవలు అందించడం ప్రజలని కాకుండా పార్టీ నాయకుల అందర్నీ కూడా ఆకర్షిస్తుంది బీసీ నాయకుడు కావడం జనాల్లో మంచి పేరు సేవ గుణం ప్రతిభ కలిగి ఉండడం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది అని గ్రామస్తులు భావిస్తున్నారు ఈసారి ఆయన కూడా గ్రామ సర్పంచ్ గా గెలిచి తీరాలన్న లక్ష్యంతో ఉన్నట్టుగా ఆయన సన్నిహితులు కార్యకర్తలు కోరుకుంటున్నట్టుగా తెలుస్తుంది చదువుకున్న విద్యావంతుడు కావడం కాంగ్రెస్లో ఉన్నవారందరిలో గ్రామంలో కేడర్ బలంగా ఉండడం ఆయనకు కలిసి వచ్చే అంశాలు కాంగ్రెస్ పార్టీలో మా మద్దతు సురబోయిన ఉప్పలయ్యకే అని అంటున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు యువకులు ఎప్పటినుంచో



కాంగ్రెస్ పార్టీలో వినలేని సేవలు అందిస్తూ నిస్వార్థంగా సేవ చేస్తున్న నాయకుడిగా గుర్తింపు దీనితోపాటు ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ కి అతి సన్నిహితంగా ఉండడం వలన పార్టీ నుండి టికెట్ సులువుగా వచ్చే అవకాశం

**గెలుపే లక్ష్యంగా అడుగులు వేస్తా:** రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో సురబోయిన ఉప్పలయ్య గెలిపే లక్ష్యంగా అడుగులు వేయాలని పార్టీ వర్గాలు కాంగ్రెస్ శ్రేణులు చర్చించుకున్నట్టు తెలు స్తుంది ఆయన గతంలో పార్టీకి చేసిన సేవలు గ్రామానికి చేసిన సేవలు కూడా తెరిచిన పుస్తకం లాంటిది కాబట్టి గతంలో కూడా టిడిపి నుంచి ఇప్పటివరకు రామచంద్రు నాయక్ మనిషిగా ఆయ న వెంట ఉండడం విశేషం కాబట్టి ప్రజలు పార్టీ వర్గాలు కూడా ఈసారి గుండెపూడి గ్రామ సర్పంచిగా సులువుగా గెలుస్తాడు అని గెలుపు అవకాశాలు ఈజీగా ఉంటాయని భావిస్తున్నారు.

# తెలంగాణ కాంగ్రెస్ ఎన్ఆర్ఐ కన్వీనర్‌గా యల్మారెడ్డి నరేందర్ రెడ్డి

**- ఈ నియామకంతో తెలంగాణ ఎన్నారై కమిటీ హర్ష వ్యక్తం - ఏలు వారి గూడెం గ్రామంలో సంబరాలు**

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూలై26:** తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ ఇంద్రమ్మ రాజ్యంలో పేద ప్రజల అభివృద్ధి కోసం అనునిత్యం పోరాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి విషయాన్ని కీలకంగా నిర్ణయం తీసుకుంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ బి మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ కాంగ్రెస్ ఎన్నారై కమిటీ కన్వీనర్‌గా యల్మారెడ్డి నరేందర్ రెడ్డిని నియమించినందుకు ముఖ్యమంత్రికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. యల్మారెడ్డి నరేందర్ రెడ్డి ప్రస్తుతం అమెరికా దేశంలో ఉండగా ఆయన నియాగంపై ఈ విధంగా స్పందిస్తూ రాష్ట్రంలో పేద ప్రజల రాజ్యం ఏర్పడిందని తెలంగాణ రాష్ట్రం గత పాలకుల నిర్లక్ష్యం వల్ల లక్షల కోట్ల రూపాయలు దుర్వినియోగం జరిగాయని రేవంత్ రెడ్డి అఖండ దీక్షతో రాష్ట్రంలో రాక్షస పాలనకు చర్మ గీతం పాడి పేద ప్రజల ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకొచ్చారని అని తెలిపారు రాష్ట్రంలో ఏళ్ల తరబడి లో ఉన్న రైతు రుణాలను ఒకే ద పాలు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వం దక్కుతుందని రాష్ట్రంలో ప్రజల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్రం లో ఇందిరమ్మ రాజ్యంలో మొట్టమొదటిసారిగా అసెంబ్లీ సాక్షిగా ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ అక్షరాల 2.91.159 కోట్ల బడ్జెట్ను ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజల అభివృద్ధికి పాటుపడ్డారని ఆయన అన్నారు రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కోసం తెలంగాణ కాంగ్రెస్ ఎన్నారై సెల్ కన్వీనర్ సంఘం ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అండగా ఉంటామని వారు తెలియజేశారు. నా మీద ఎంతో నమ్మకంతో తెలంగాణ కాంగ్రెస్ ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ గా ఎన్నారై నియామకం కోసం చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సందర్భంగా ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలో సంబరాలు మిన్నంటాయి ఏలివారిగూడెం మాజీ సర్పంచ్ దేవవరం దేవేందర్ రెడ్డి స్వయాన మేనల్లుడు సొంత మామ కావటంతో ఆయన అల్లుడు ఎన్నారై కన్వీనర్ గా నియామకం కావడం ఏలు వారి గూడెం గ్రామంలో స్వీట్లు పంచి టపాసులతో సంబరాలు జరుపుకున్నారు. తిరుమలాయపాలెం మండల



వాసి అయినా యల్మారెడ్డి నరేందర్ రెడ్డి కి ఎన్నారై సెల్ కన్వీనర్ గా నియమించటంతో మండల కాంగ్రెస్ నాయకులు మిరియాల విక్రం రెడ్డి ఎన్నం సుధాకర్ రెడ్డి లు హర్షం వ్యక్తం చేశారు.

# అమరవీరులైన జవాన్లకు ఘనంగా నివాళులు

**- బీజేపీ జిల్లా నాయకులు గాదే (కార్గిల్ )రాంబాబు ఆధ్వర్యంలో**

**- ముఖ్య అతిథి హనుమకొండ మాజీ ఎమ్మెల్యే ధర్మరావు**

**తొలి అక్షరం/మరిపెడ,జూలై26:** మానుకోట జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక కార్గిల్ సెంటరులో శుక్రవారం కార్గిల్ సొసైటీ చైర్మన్ గాదె రాంబాబు ఆధ్వర్యంలో కార్గిల్ దివాస్ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ మాజీ ఎమ్మెల్యే ధర్మారావు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ 1969 లో పాకిస్తాన్ చొరబాటుదారులను ఎదురుకునే క్రమంలో మన భారత సోల్జర్స్ అమరులైన కార్గిల్ అమర వీరుల జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం కార్గిల్ విజయ్ దివస్ ను జరుపుకోవడం భారతదేశ పౌరులుగా మన కర్తవ్యం అన్నారు.మనదేశం కొరకు ప్రాణాలు త్యాగం చేసిన కార్గిల్ అమరవీరులకు జోహార్లు నివాళులు అర్పించడం మన అదృష్టమని అన్నారు.అలాగే మన బలగాలు ఎండనకా,వాననకా రెయి పగలు దేశ సరిహద్దుల్లో శత్రుమూకలు మన దేశ పొలిమెర్లకు రాకుండా నిలువరించ గలుగుతున్నారు కాబట్టే మనం మన దేశంలో,రాష్ట్రంలో సుఖ జీవనం గడుపుతున్నామని,మన భారత సైనికులకు యావత్ భారత దేశ పౌరులు రూణపడి ఉండాలని వారే లేకపోతే దేశం చిన్నాభిన్నం ఐ



పోయేదని వారి త్యాగాలకు మనం ఏమి ఇచ్చినా రుణం తీర్చుకోలేనిదని మాజీ ఎమ్మెల్యే ధర్మారావు అన్నారు.అనంతరం కార్గిల్ సొసైటీ చైర్మన్ రాంబాబు మాట్లాడుతూ దేశ రక్షణకు ప్రతి ఊరినుండి ఇంటికి ఒకరుగా సైనికుల్లో చేరాలని,దేశ సరిహద్దుల్లో దేశ రక్షణకు భాగస్వాములు కావాలన్నారు.కార్గిల్ యుద్ధంలో అసమాన పరాక్రమాలను ప్రదర్శించి వీరోచిత పోరాటం చేసి భారత భూభాగాన్ని ఆక్రమించాలని చూసిన పాకిస్థాన్ సైన్యానికి చుక్కలు చూపించి పాక్ సైన్యాన్ని పతనం చేసి దేశ సరిహద్దుల్లో మన దేశ త్రివర్ణ పతాకాన్ని విజయ కేతనంగా ఎగురవేసిన వీరసైనికుల జ్ఞాపకార్థంగా ఈ రోజు కార్గిల్ విజయ్ దివస్ ను జరుపుకోవడం భారత దేశంలో పుట్టిన ప్రతిఒక్క పౌరుని భాధ్యత అన్నారు. భారత దేశ సైనికుల ధైర్య సాహసాలు వీరోచిత పోరాటంతో పాకిస్థాన్ శత్రు మూకలను తరిమి కొట్టి కార్గిల్ పర్వతాలపై మన దేశ మువ్వన్నెల జెండా ఎగురవేసిన శుభ దినమని,జెండా ఎగురవేసి సందర్భంలో శతృమూకలు దొంగ చాటుగా మన సైనికులపై కాల్పులు జరుపుతుండగా మన సైనికులు అప్రమత్తమై వేలకొద్దీ శత్రుమూకలను హతమార్చిన సందర్భంలో మన సైనికులు కొంతమంది వీరమరణం చెందినారు అన్నారు వారికి జ్ఞాపకార్ధంగా విజయ్ దివాస్ ను జరుకుంటు న్నామని గుర్తు చేశారు.అనంతరం కార్గిల్ అమర వీరుల త్యాగాలను ఉద్దేశించి ఉత్తమ ప్రసంగాలు చేసిన విద్యార్థిని, విద్యార్థులకు ధర్మారావు చేతుల మీదుగా మోమెంటోలు అందచేశారు. వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు,రాజకీయ నాయకులు,ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో ప్రజా రంజిక బడ్జెట్

**- సామాన్య ప్రజలకు లాభం చేకూర్చే బడ్జెట్ ప్రవేశపెట్టిన ప్రభుత్వానికి అభినందనలు - మండల కాంగ్రెస్ నాయకులు మిరియాల విక్రమ్ రెడ్డి**

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూలై26:** తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ ఇందిరమ్మ రాజ్యంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత మొదటిసారిగా అసెంబ్లీ సాక్షిగా ప్రజా రంజక బడ్జెట్ ప్రవేశపెట్టిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు మండల కాంగ్రెస్ నాయకులు మిరియాల విక్రం రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేస్తూ తెలంగాణ రైతులంతా ఎప్పటినుండో ఎదురు చూస్తున్న 2లక్షల రుణమాఫీని మాఫీ చేసిన ప్రజా ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమం కోసం మొదటి బడ్జెట్లో 2.91.159 కోట్ల రూపాయల వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టి ఇది ప్రజా పాలన అని నిరూపించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్ మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాలేరు నియోజకవర్గంలో పాలేరు శాసనసభ్యులు రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పాలేరు అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఆయన తెలిపారు. పాలేరు అభివృద్ధిపై పూర్తిగా దృష్టి సారించి నియోజవర్గంలోని ప్రతి మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ జరుగుతూ తిరుగుతూ గ్రామాల సమస్యలు తెలుసుకొని కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో నాలుగు మండలాల ఉన్నత స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించి గ్రామాల్లో ఉన్న సమస్యలను వెలికి తీసి వాటి సమస్యల పరిష్కారానికి పాటుపడాలని అధికారులకు దిశ నిర్దేశం చేశారు. అదే తడువుగా అధికారులు మంత్రి సూచించిన విధంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు దృష్టి సారించి తిరుమలాయపాలెం మండలంలోని అజ్మీర తండ నుండి హైదర్ సాయిపేట వరకు తుమ్మలచెరువు కట్ట మరమ్మతులతో పాటు బీటీ రోడ్డు నిర్మాణానికి సుమారు కోటి 60 లక్షల రూపాయలతో వ్యయంతో పనులు ప్రారంభించారు. ఆ ప్రాంత ప్రజలు మంత్రి పొంగులేటి రావటం వల్లనే మా రోడ్డు నిర్మాణం జరుగుతుందని రాష్ట్రాలు మారిన ప్రభుత్వాలు మారిన మా సమస్య పొంగులేటి వాళ్ళనే తీరిందని ప్రజల చిరకాల కోరికని నెరవేర్చిన మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో పాలేరు అభివృద్ధి పథంలో నడుస్తుందని అతి త్వరలోనే తిరుమలయపాలెం మండలంలో 2500 ఎకరాల్లో 12 టీఎంసీల నీటి సామర్థ్యం గల రిజర్వాయర్ నిర్మించబోతున్నారని పొంగులేటి ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపడితే పాలేరు మరో కోనసీమ కాబోతుందని ఆయన తెలియజేశారు.

